# కాంగ్రెస్ మోసాల పార్టీ

- అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమే..
- 'గ్యారెంటీ' పథకాలు ప్రకటించడం హాస్యాస్పదం
- వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఎలా సరిపోతుంది?
- ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు



నెత్తిన బతుకమ్మ ఎత్తుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, నవంబర్ 24: కాంగ్రెస్ మోసాల పార్టీ అని, దాన్ని ప్రజలెవరూ నమ్మి ఓటు వేయొద్దని నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. దుగ్గొండి మండలం కేశవపురం, లక్ష్మీపురం, బంధంపల్లి, దేశాయిపల్లి, గుడిమహేశ్వరం, జాఫర్‌పల్లి, తొగరురామయ్యపల్లి, స్వామిరావుపల్లి, మైసంపల్లి కాలనీ, మైసంపల్లి, గోపాలపురం, గొల్లపల్లి, దుగ్గొండిలో శుక్రవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో పెద్దికి ఘన స్వాగతం పలికారు. జోరు వానలోనూ పెద్ది ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేసే దమ్మున్న నాయకుడికే పట్టం కట్టాలని కోరారు. తాను ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించానన్నారు. కాంగ్రెస్ అసమర్థ నాయకులకు ఓటు వేయొద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలకు ఎవరూ బలికావొద్దని విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం మొత్తం మళ్లీ అంధకారంలోకి వెళ్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని, ఇక గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామనడం హాస్యస్పదంగా ఉందన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలనడం దారణమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దే..**

రాష్ట్రంలోని రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే పెద్ది అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను బంద్ చేసే ప్రమాదం ఉందని ప్రజలకు సూచించారు. ఇక ప్రజా సమస్యలను పక్కనబెట్టి సీఎం కుర్చీ కోసం కొట్లాటలు జరుగుతాయని తెలిపారు. తాను నర్సంపేట నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశానని, రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించానని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

**రైతుల ఎడ్ల బండ్ల ర్యాలీ..**

దుగ్గొండి: మండలం దేశాయిపల్లెలో ప్రచారానికి వచ్చిన పెద్దికి రైతులు ఎడ్లబండ్లతో ఎదురేగి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఎడ్ల బండి ఎక్కి నడిపించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తాను 50 వేల మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ 50 ఎడ్ల బండ్లతో అన్నదాతలు ప్రదర్శన ఇచ్చారన్నారు. సీఎం కేసీఆర్ రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నారని తెలిపారు. మండలంలోని రైతు లు అకాల వర్షాలకు పంట నష్టపోతే సీఎం కేసీఆర్ స్వయంగా వచ్చి పంట పరిశీలన చేసినట్లు గుర్తుచేశారు. అనంతరం ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. రైతులందరూ తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

**మోసపూరిత మాటలు నమ్మొద్దు**

నల్లబెల్లి: కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావొద్దని ఎమ్మెల్యే పెద్ది సుదరన్‌రెడ్డి కోరారు. మండలంలోని నందిగామ, రేలకుంట, నల్లబెల్లిలో 30 కుటుంబాల నుంచి కార్యకర్తలు ఇటీవల కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీలో చేరారు. తిరిగి పెద్ది సమక్షంలో వారు సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలకుల వల్ల నియోజకవర్గ ప్రజలు ఎంతో నష్టపోయామని, మరోమారు మోసపోవద్దని కోరారు. పార్టీలో చేరిన వారిలో జామలపూడి సుధాకర్, కంచ భిక్షపతి, గుండెబోయిన రాజు, రాములు, చెలుపూరి కిషన్, వాంకుడోత్ శ్రీధర్, అదర్సాండి సుమన్, అంబీర్ ప్రశాంత్, ఎలబోయిన రాజు, దర్శనాదుల సురేశ్, బొజ్జం రాజు, పోరిక వినోద్, కూచన విజయ్, గూడెపు పాపయ్య, జన్ను సాగర్, పరికి సూర్యం, త్రికోవెల వైకుంఠం ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.రాజారాం, నాయకులు సట్ల శ్రీనివాస్‌గౌడ్, సమ్మయ్యనాయక్, జన్ను జయరాజ్, పరికి నవీన్, రాములు, రాజు, హరిబాబు, వేణు, కిశోర్, ప్రవీణ్, సాయికుమార్, కన్నయ్య పాల్గొన్నారు.



దుగ్గొండి: లక్ష్మీపురంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రచారానికి హాజరైన ప్రజలు



నడికూడ: నర్సక్కపల్లిలో కేయూ జాక్ చైర్మన్ తిరుపతియాదవ్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

# కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమా

- ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు
- రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారు
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్ఎస్ ప్రచారానికి విశేష స్పందన

నడికూడ, నవంబర్ 24: రైతు బీమా తరహాలో తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి కేసీఆర్ బీమా అందించనున్నారని, దీంతో ప్రతి ఇల్లు ధీమాగా ఉంటుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నర్సక్కపల్లి, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి, నడికూడ, సర్వాపురం, కౌకొండ, ధర్మారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆడపడుచులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. మండలకేంద్రంలో డప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాలతో మహిళలు, ప్రజలు స్వాగతించారు. బస్టాండ్ కూడలి నుంచి గ్రామంలోకి ర్యాలీగా కదిలారు. ఈ సందర్భంగా చల్లా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచార రథంపై నుంచి ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఒక విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. ఇందులో భాగంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేస్తున్నారని గుర్తుచేశారు. ఎన్నికల అనంతరం అసైన్డ్ భూములు ఉన్న వారికి హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నర్సక్కపల్లికి చెందిన కేయూ జాక్ చైర్మన్ తిరుపతి యాదవ్, ముస్త్యాలపల్లిలో కాంగ్రెస్ నేత పైతర శ్రీనివాస్, బీజేపీ నాయకుడు బొట్ల శ్రీను ఆధ్వర్యంలో పలువురు నాయకులు చల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తిప్పర్తి సాంబశివారెడ్డి, గూడెం కృష్ణమూర్తి, బొట్ల సంధ్యా రవి, ఊర రవీందర్‌రావు, గోల్కొండ ఉమాదేవి, బోగి శ్రీలత రవీందర్, మేకల రమేశ్, జడ్పీటీసీ కోడెపాక సుమలతా కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, ఎంపీటీసీ అప్పం చేరాలు, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, సీనియర్ నాయకులు భీముడి నాగిరెడ్డి, పర్నెం తిరుపతి, బొల్లె భిక్షపతి, గోల్కొండ సదానందం, యూత్ మండల అధ్యక్షుడు బొల్లారం అనిల్, కార్యదర్శి సురాబు శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్‌రెడ్డి, దోమ పవన్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అజయ్ వి.నాయక్, దీపక్‌మిశ్రా

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్రా**

హనుమకొండ, నవంబర్ 24: ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్రా అధికారులకు సూచించారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో అధికార యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలపై శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్షించారు. అంతకముందు వారికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, కలెక్టరేట్‌లో పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు జిల్లాల్లో ఓటర్ల వివరాలు, ఎపిక్ కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లు, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాలు, ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, సీ విజిల్‌కు వచ్చిన ఫిర్యాదులు, సువిధ యాప్ ద్వారా ఇచ్చిన అనుమతులు, ఈవీఎం బ్యాలెట్ పంపిణీ కేంద్రా ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# కలెక్టరేట్‌లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్

ఖిలావరంగల్, నవంబర్ 24: ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు ఈ నెల 26 నుంచి 28 వరకు వరంగల్ కలెక్టరేట్‌లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాలలోని రిటర్నింగ్ కార్యాలయాలతోపాటు పోలింగ్ సిబ్బంది శిక్షణ ఇస్తున్న కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకోవాన్నారు.

# పట్టాలిప్పించే జిమ్మేదారి నాదే..

- అధికారంలోకి రాగానే కార్యక్రమం చేపడుతాం
- ప్రతిపక్షాలకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారు
- బీఆర్ఎస్ పశ్చిమ అభ్యర్థి, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- నగర మేయర్ గుండు సుధారాణి



గిర్మాజీపేట: పూలు చల్లుతూ దాస్యం వినయ్‌భాస్కర్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

గిర్మాజీపేట, నవంబర్ 24: దేవాదాయశాఖ భూమి అయినందున 29వ డివిజన్ రఘునాథ కాలనీ, ఓఎస్‌నగర్ కాలనీల్లో నివసిస్తున్న గుడిసె వాసులందరికీ పట్టాలివ్వడం ఆలస్యమైందని, అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్‌సార్‌తో మాట్లాడి దేవాదాయ భూమిని కొనుగోలు చేసి అర్హులకు పట్టాలిప్పించ్చే జిమ్మేదారి తనదేనని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలు ఆడుతూ.. దాస్యంపై పూలు చల్లుతూ స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ దశాబ్దాలుగా చేయని పనులను బీఆర్ఎస్ సర్కారు కేవలం తొమ్మిదేళ్లలోనే చేసిందన్నారు. ప్రతిపక్షాలకు ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. వినయ్‌భాస్కర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ప్రచార ఖర్చు కోసం రామన్నపేటకు చెందిన మంద అభిలాష్ పాకెట్ మనీని దాస్యంకు అందించగా, బాలుడిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, కల్పలత సూపర్‌బజార్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ, సీనియర్ నాయకులు రాచర్ల రాము, శ్రీరాముల సురేశ్, రుద్ర శ్రీను, వాడిక నాగరాజు, రాడపాక కుమార్, నక్క జ్యోతి, తహసీన్, గట్టు చందు, తాళ్లపల్లి రమేశ్, బొమ్మకంటి క్రాంతి, ముప్పు సతీశ్, మాల్వ రాజు, ఇజ్జిగిరి భీమ్‌రాజ్, రామగిరి మున్నా, మట్టవాడ సారంగం, మంద చంటి, మైదం కరుణాకర్, వాగు వెంకటప్రసాద్, కొడకండ్ల సరిత, రామగిరి సూరన్న, కే జమున, వర్షం వనిత, ముత్యాల మహేందర్, ములుగు ప్రశాంత్ పాల్గొన్నారు.

**ఐదేండ్లు సేవకుడిగా పని చేస్తా..**

హనుమకొండసిటీ: ఇన్నాళ్లు అధికారం ఇచ్చిన పశ్చిమ ప్రజలకు ఏ అపకీర్తి తీసుకురాలేదని, మరోసారి అధికారం కట్టబెడితే ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తానని దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 4వ డివిజన్ జ్యోతిబసు నగర్ కాలనీలో ఆయన మాట్లాడుతూ గుడిసెవాసులకు ఏ ఆపదొచ్చినా ఆదుకుంటున్నట్లు తెలిపారు. 40 ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోని గుడిసె కాలనీల్లో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్, ఇన్‌చార్జి వీరగంటి రవీందర్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కంజర్ల మనోజు, జ్యోతిబసు కాలనీ అధ్యక్షుడు బొట్ల కుమారస్వామి, మందం మల్లేశం, బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, డివిజన్ నాయకులు ఇస్మాయిల్, పేర్ల మనోహర్, నేతుల రఘు, సుద్దపెల్లి నాగరాజు, బద్రీ, జయరాం, శ్యామ్‌సుందర్, చిలువేరు పార్వతి, విజయ, సులోచన పాల్గొన్నారు.